# అమ్మ ఎందుకు నవ్వింది?

## అవసరాల రామకృష్ణరావు

'వెనక గృహలక్ష్మి మొదలయిన సినిమాలలో భర్త యింటికి రాగానే భార్యలు బూట్లతాళ్ల దగ్గరనుంచీ విప్పేవారు, నువ్వు ఆఖరికి తాళాలేనా వెతికే సమయానికి యివ్వవు ' అన్నాడు మా బావ వెంకిలితనంగా చూస్తూ.

'సినిమాలదాకా ఎందుకు? భార్యల్ని నెత్తిని పెట్టుకునే భర్తలు ఎక్కడపడితే అక్కడే ఉన్నారు మనం కట్టుకున్నది నూటరెండు డిగ్రీలతో బాధపడుతున్నా - పేకొటనుంచి అయిగు నిమిషాలు ముందు రాను మీకూ నాకూ ఒహరితో పోలికలు కూడా ఎందుకు, ఊరుకోండి' అంటోంది అక్కయ్య సరిగ్గా ఆ సమయానికి నేను వెళ్లేను.

'ఓహోహో, తమ్ముడు! ఎప్పుడూ రావేం? అమ్మా నాన్నా బాగున్నారా? వదినకు పురుడొచ్చిందా?'

'గుమ్మంలో నిలబెట్టి ఏమిటా ప్రశ్నలూ? లోపలికి రానీయ్ - పద మొహం కడుక్కో' అన్నాడు బావ. ఇంట్లో పూసిన సంపెంగ పువ్వులూ, అమ్మ అక్కయ్యకోసం కట్టిచ్చిన తొక్కుడు పచ్చడీ, నేను దారిలో కొన్న లక్క సామానూ - ఒకొక్కక్కటే బయటికి తీస్తున్నాను.

'వచ్చినప్పుడల్లా ఎందుకురా బండెడు సామానూ? తర్వాత తీద్దువు గానిలే భోజనానికి పద' నేను సబ్బూ తువ్వాలూ తీసుకుని పెరట్లోకి వచ్చాను.

'పిల్లలేరే? ప్రసాద్ ఏడీ ఎక్కడా సందడేలేదు? పాపాయి ఏదీ?'

'పిల్లలిద్దరూ ఒళ్లెరగరు. వాడు దగ్గదగ్గి యిప్పుడే పడుకున్నాడు. దాని కివాళే నార్మలు వచ్చింది '

'సరిపోయింది - ఇద్దరికీనా? నువ్వేం అంత నీరసంగా ఉన్నావు?'

అక్కయ్య చాలా జాలిగా మొహం పెటంది.

'తర్వాత మాటాడుకుందాంలే-పద వడ్డించేశాను' అంది.

* * *

చల్లని ఏటిగాలి డాబామీదకు కొడ్తోంది. బావ 'గుర్రు' గట్టిగా వినపడుతోంది. ఇంతా చేస్తే తొమ్మిదిన్నర అయింది. ఇల్లు కడుక్కుని - గదులన్నీ తాళాలు వేసుకుని అక్కయ్య మేడమీదకు వచ్చింది మరచెంబూ నీళ్ళూ పట్టుకుని. ప్రసాదు దగ్గు అప్పుడప్పుడు వినబడుతోంది

'క్రిందకి పోదాం, వీడి దగ్గు ఎక్కువై పోతుందేమో '

'ఫరవాలేదు - కూర్చోరా . '

'పాపం యిలా కుర్రాళ్లకు పట్టుకున్నాయేమిటి? వీడికి ఎన్నాళ్ళనుంచీ దగ్గు? పాపాయి కెన్నాళ్లనుంచీ జ్వరం?'

'అవన్నీ అడక్కు తమ్ముడూ! ఆ జబ్బులు ఎలా యీగుకొచ్చాయో నాకే తెలీదు. ఒక్క మనిషిని! పడ్డపాట్లూ ఆ దేముడికి తెలుసు!'

'అదేమిటే బావో? ఇంత ఉద్యోగం, యిందరు మనుషులూ!'

'ఎందుకూ వీళ్ళందరూ, కూడా ధైర్యం చెప్పే మనిషి లేకపోయాక? ఆ గుర్రు వింటున్నావా, ఆ మనిషిని చూశావా? ఆ నిశ్చింతా ఆ చిరునవ్వూ చూశావా?- ఎంత కొంపలంటుకున్నా యివతల వీళ్ళ ప్రాణా లెగిరిపోతున్నా అదే నిద్ర - అదే నిద్ర.'

'గుండెలమీద చెయ్యి వేసుకుని హాయిగా నిద్రపోతున్న బావని చూస్తూంటే అక్కయ్య చెబుతున్న విషయాలు కళ్ళకు కట్టినట్టయ్యాయి.

* * *

అదే డాబా - యించుమించు అలాంటి రాత్రే సరిగ్గా పదిహేను రోజులక్రిందట. ప్రసాదు ఖంగు ఖంగుమని దగ్గుతున్నాడు. పాపాయి గుక్కపట్టి ఏడుస్తోంది

'నా కింకా ఎప్పుడు అన్నం పెడతావే అమ్మా-నేనింక ఆ వెధవమందులు మింగను'

'మరి జ్వరం ఎలా తగ్గుతుంది తల్లి - మా అమ్మకదూ, నోరు తెరమ్మా '

'అమ్మా, ఊపిరి సలపడంలేదే' ప్రసాదు మూలుగుతున్నాడు బావ గుర్రు గట్టిగా వినబడుతోంది అక్కయ్య పిల్లల్నిద్దర్నీ దగ్గరగా తీసుకుంది

'ఇంత గొడవలో - ఈ నోరులేని పసికందులు యింతలా బాధపడుతూంటే మీకు నిద్ర ఎలా పడుతోందండీ!'

'నా కెందుకో బెంగగా ఉంది, ఒక్కసారి లేవండీ '

'మీరు రోజూ ఏడింటికి పడుకున్నా వద్దన్నానా? వీళ్ళిలా బాధపడుతూంటే అసలు మీకు కన్నెలా మూత పడిందీ?'

'చూడండి - ప్రసాదు బాబు గిలగిల కొట్టుకుపోతున్నాడు, పాపాయి ఒళ్లు కాలిపోతోంది. ఒక్కసారి లేచి మళ్ళీ పడుకోండి, నా కెంతో భయంగాఉంది, వెళ్లి డాక్టర్ని పిల్చుకురండి '

అప్పటికి ఆ పర్వతం కొస్త యిటూ అటూ కదిలింది అక్కయ్య పమిటతో కన్నీళ్లు ఒత్తుకుంది

'అబ్బా - నన్ను లేపకు - అదే తగ్గిపోతుంది, పడుకో '

అలా పిల్లల్ని పెట్టుకుని అక్కయ్య రాత్రి తెల్లవార్లూ కూర్చుంది.

* * *

జ్వరంతో బాధపడుతున్న పాపాయినీ, దగ్గు తెరలలో ఊపిరి సలపక అవస్థపడుతున్న ప్రసాదునూ అలా వదిలి అక్కయ్య క్రిందకి వచ్చెయ్యవలసింది అప్పుడు కనపడును బావగారి ప్రజ్ఞ - అనుకున్నాను నేను కసిగా.

మరో రోజు రాత్రి బావ యథాప్రకారంగా గుర్రు పెడుతున్నాడు. వెర్రి అక్కయ్య చీకటిలో దూరంగా భయంగా కనపడే ఏటినీ, ఆకాశంమీద అక్కడక్కడి నక్షత్రాలనూ చూస్తూ దీనంగా కూర్చుంది. ఒక తొడమీద ప్రసాదు రెండవ తొడమీద పాపాయీ పడుకొని ఉన్నారు.

'చూడండీ, ఇలాంటప్పుడు నాకు నాఖర్లూ చాకర్లూ అక్కర్లేదు, ...ధైర్యం

చెప్పే ప్రాణి కావాలి వీళ్ళిద్దరిమీదా పంచప్రాణాలు పెట్టుకొని బ్రతుకుతున్నాను. ఒక్కసారి లేచి కావలిస్తే మళ్ళీ పడుకోండి.'

బావ కదలలేదు, మెదలలేదు. నోరు తెరుచుకు నిద్దరోతున్నాడుట

ఆ నోట్లో యింత ఆముదమో ఏదో పొయ్యకపోయావా?

ఆ రాగిచెంబు పుచ్చుకుని మొట్టక పోయావా?

ఆ నున్నటి వీపుమీద ఒక్కటి వెయ్యక పోయావా?

ఇవీ నేను చెప్పిన చికిత్సలు. అక్కయ్య నవ్వి ఊరుకుంది.

'కూడా యిద్దరు ఆఫీసు బంట్రోతులున్నారు కావలిస్తే సుబ్బమ్మని రాత్రి సాయం ఉంచుకో - రాత్రిమాత్రం నన్ను లేపకు లేస్తే మనిషిని కాను'

ఇదిటా బావ చెప్పిన ధైర్యం!

'ఎవరికి తప్పినా నాకు తప్పదుగా! పసికందులు గిలగిల కొట్టుకుపోతూంటే కాళ్లు బారచాచి నిశ్చింతగా నేనుమాత్రం గుర్రుపెట్టలేను! నాకు నౌఖర్లూ వద్దు - ఎవరూ వద్దు!' అక్కయ్య కసిగా తనొక్కర్తే మేలుకొనేదిట. అభిమానం కొంత, కోపం కొంత మనిషి సగమైపోయిందంటే అయిపోదూ?

ఆ వెంకటరమణమూర్తి దయవల్ల ఎలాగైతేనేం పట్టుకున్న రోగాలు తగ్గడంఅంటూ జరిగింది; అంతే చాలు

* * *

క్రిందని పిల్లలు దెబ్బలాడుకుంటున్నాయి డాబామీద బావ గుర్రు వినబడుతోంది

'పోనీ అమ్మకి రాయకపోయావుటే?' అన్నాను నేను

'చాలు నాయనా చాలు, ముచ్చట తీరిపోయింది!' అంది అక్కయ్య. నేను ఆశ్చర్యంగా చూశాను, ఏమిటో అర్థమవక.


'వెనక ఓసారి ఇలాగే ప్రసాదుకి ఎక్కువగా జ్వరం వచ్చింది పలవరింతలూ అవీ మొదలెట్టేడు కూచి మంచివారి అమ్మాయి పెళ్ళికి అమ్మ నర్సీపట్నం వచ్చింది - ఎప్పుడూ, క్రిందటి దీపావళీ అమావాస్య పదిరోజులుందనగా జ్ఞాపకం ఉందా? అప్పుడు దగ్గరని యిక్కడికొచ్చింది వచ్చీ సరికి సరిగ్గా వీడికి ఉష్ణం. సరే, యీ మనిషిని ఎరుగుదువుకదా, అప్పుడూ యిప్పుడూ ఒక్కలా ఉన్నారు! దీపాలు పెట్టేసరికి యీ పీపా మరి కదలదు!—ఏటిగాలి జబ్బు చెయ్యదని ఎప్పుడూ యిక్కడే మేం పడుకుంటాం నాకు ఒళ్లు మండి అమ్మని తీసుకొచ్చి ప్రసాదు పలవరింతల్నీ – ప్రక్కనే


# బ్రూక్ లాక్స్



## ఒకరాత్రిలో మిమ్ము సరిచేయును

బ్రూక్‌లాక్సు చూపునకు, రుచికి రుచ్యమైన చాకొలెట్ వలె నుండును అయినా కడుపులో పోటుగాని, మంటగాని కలిగించకుండా నమ్మకంగాను, సుఖముగా చెడుగులను తీసివేయును ఇది కుటుంబ సుఖ విరేచనకారి బిడ్డలకు, పెద్దలకు కూడా మంచిది ఎఱ్ఱ కార్టన్‌లో వుండే బ్రూక్ లాక్స్‌నే తప్పక అడగండి




విరేచన బద్ధకాన్ని సరిచేయుటకు చక్కని సులభోపాయము.

వెస్ట్ మినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి తయారీ

ఏజెంట్లు -ఓరియంటల్ మర్కంటైల్ ఏజెన్సీ,

99-ఎ-ఆర్మీనియన్ వీధి, మద్రాసు OMA 11



# ప్రియ సోదరీమణులకు

నేను నర్సునో, డాక్టరునో కాదు మీవలె సామాన్యస్త్రీని. నాకు వివాహమైన తర్వాత నేను భయంకరమైన కుసుమవ్యాధికి గురి అయితిని అకాల బహిష్టువల్ల బాధ, బలహీనత, నడుమునొప్పి, మూర్ఛ, తలనొప్పి ఏర్పడినది. నా భర్త వేలకొలది రూపాయలు ఖర్చుపెట్టి అనేక ఔషధములు యిప్పించిరి కాని ఫలితము కలుగలేదు ఇలా మూడు సంవత్సరములు గడిచింది అదృష్టవశాత్తు మా యింటికి వచ్చిన ఒక సన్యాసికి భిక్ష పెట్టునప్పుడు, ఆ మహాత్ముడు నన్ను చూచి "అమ్మాయి నీకేమి వ్యాధి ఈ వయస్సులో నీ సుఖము పాలిపోయినదే" అని ప్రశ్నించిరి వెంటనే నా భర్త నా వ్యాధి పూర్తి వివరములు ఆ మహాత్మునికి తెలిపిరి మహాత్ముడు ఒక మందును చెప్పిరి ఆ మందు నా వ్యాధిని పూర్తిగా పోగొట్టింది ఈశ్వరానుగ్రహంవల్ల నాకు యిప్పుడు చక్కని బిడ్డలు గలరు ఈ మందును అనేక సోదరీమణులకు యిచ్చి వారి వ్యాధి నయం చేసినాను. ఇంకను అనేకులకు యిస్తున్నాను. "నారీ కల్యాణ్" నలభై ఆయుర్వేద ద్రవ్యములచే చేయబడినది యీ మందును తయారుచేయుటకగు విలువకు మాత్రమే అమ్ముచున్నాను దీనివల్ల నే నేమి లాభం పొందటంలేదు పై వ్యాధిచే పీడింపబడు ఏ స్త్రీయైన నాకు వ్రాయండి ఒక స్త్రీకి 15 రోజుల మందు తయారుచేయుటకు ఖర్చు రూ 3/- పోసు ఖర్చు ప్రత్యేకము

గమనిక. నేను పై వ్యాధికి మాత్రమే మందు పంపగలను ఇతర వ్యాధులనుగూర్చి నాకు వ్రాయవద్దని కోరుచున్నాను

మీ పేరు, అడ్రసు యింగ్లీషులో వ్రాయండి.

*Wanted Stockists in all towns*

**KAMALAVATI,**

**Above A-1 Resturant, 3rd Floor, Grant Road Bridge,**

**BOMBAY-7**

# అమ్మ ఎందుకు నవ్వింది?

యీ యన కలవరింతల్ని చూపించాను.
చూపిస్తే ఏమందో తెలుసా?'

'ఏమందీ?'
'నవ్వింది!'

'నవ్విందా? ఏడవలేకపోయిందీ? అనేసి నాలుక కరుచుకున్నాను నేను

'ఛా, తప్పు - ఏ మాట పడితే ఆమాట-నవ్విన మనిషి ఊరుకోవచ్చునా తమ్ముడూ, మళ్ళీ నువ్వు వెళ్ళిక చెప్పేవు గనక-అంది గదా...'

'ఏమందీ?'

"'ఎంత చక్కగా నిద్రపోతున్నాడే అమ్మాయీ! చూసే ఎంత సరదా వేస్తోందే!'...బాగుందా?'

'అమ్మకి మతిపోయినట్టుంది—చెప్పు చెప్పు'

"'గూడమ్మాయ్ తాయారూ, ప్రపంచంలో ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క బాధ. నేనూ యింతమంది పిల్లల్ని కన్నానా......ఎక్కడా యింత నిశ్చింత చూడలేదు ఇంత హాయిగా గుండెమీద చెయ్యి వేసుకుని నిద్రపోగలిగే అదృష్టం ఎంత తక్కువమందికో కాని పట్టదు. తనకి నిద్రపటక - తనతోపాటు పెళ్ళాన్ని లేచి కూర్చోపెట్టి యిల్లు పెళ్ళివారిల్లు చేసే మొగాళ్లందర్నీ చూశాను. మా అల్లుడికేం, మహారాజు! పగలల్లా కష్టపడి పనిచేస్తాడు. రాత్రి ఆ శ్రమంతా తీర్చుకుంటాడు ఇక నీకు ధైర్యం చెప్పడం నీకూడా పిల్లల్ని చూడం లేదంటావా, చేసి, చేసినదానికి పదిరెట్లు చెప్పేవాళ్లకన్నా - చెయ్యని మగవాళ్లే ఎప్పటికీ నయం' అని, నిద్రపోతున్న ఆయన్ని చూసి మరోమారు నవ్వింది నాకు ఆ మాటలూ అర్థమవలేదు, ఆ నవ్వూ అర్థమవలేదు" అని ముగించింది అక్కయ్య చెప్పకేం, అమ్మధోరణి నాకూ అర్థమవలేదు.

'ఎందుకు తమ్ముడూ, ఆడపుట్టుక ప్రత్యేక అనుభవించక తప్పదు! మహారాజుతో చెపుతే మరి రెండు తగల్నియ్యమన్నాడుట - కన్నతల్లి కాదు ఎవరైనా సరే ఈ దేశంలో మొగాళ్ళపక్కే తీర్పు చెబుతారు.'

పిల్లలిద్దరూ పడుకున్నారు అక్కయ్యా నేనూ నెమ్మదిగా ప్రక్కలమీదికి ఒరిగేం.


*　　*　　*

గాణాలో పదకొండు గంటలు కొట్టడం వినిపించింది బావ యింకా ఆఫీసుకి వెళ్ళ లేదు

'ఎందుకు భోంచేశానా అనిపిస్తోంది - కడుపు బరువుగా ఉంది టెంపరేచరు గాని ఉందో ఏమిటో!' అక్కయ్య థర్మామీటరు తీసియిచ్చింది

'ఎంతుందీ?' అన్నాను నేను చెయ్యి కడుక్కుంటూ

'ఎంతో లేదు నూరుంది అప్పన్నని యిలా పిలవ్వే - ఆఫీసుకి కబురు పంపి

వేడిగానున్నప్పటికీ
ఆనందము
మరియు
ఉత్సాహము!

వేడి వాతావరణమువల్ల జీర్ణకోశము మందముగా ఉండవచ్చును... అప్పుడు శరీరములో విషమాలిన్యములు కూడుకొని మీకు భారంగా అలుపుగా, నిరుత్సాహంగా ఉంటుంది. తళతళ మెరయుచు పొంగే ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"ను పుచ్చుకోండి అది మీకు ఎంతో ఉత్సాహమునిస్తుంది. దాని సౌమ్య విరేచన గుణము మీలోని అపాయకరమగు మాలిన్యములన్నిటిని తొలగించుటలో సహకరించి మిమ్ములను హాయిగా, ఉత్సాహంగా ఉంచును

## ఈనోస్
## 'ఫ్రూట్ సాల్ట్'

మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిష్టర్డు ట్రేడ్ మార్కులు



ఇనస్యూరెన్సు కంపెనీ మేనేజరు: "చూడండి. పాడైపోయిన మీ కారు కిమ్మతు రొక్కరూపంలో యివ్వటం మా పాలసీకాదు. అదే మోడల్ కారు కొత్తది కొనిస్తాం. తీసుకోండి."

కారుయజమాని: "కారువిషయంలోమటుకు యీ పద్ధతి బాగానేవుంది. కొత్తకారు తీసుకొంటానుకానీ, మా ఆవిడ పేరిటవున్న జీవితభీమామాత్రం వెంటనే రద్దుచేయించెయ్యండి"

స్తాను' అన్నాడు బావ మధ్య గదిలో పేపరు చదువుతూ పడుకున్నాడు అక్కయ్య పాపాయికి మందిచ్చి ఆడిస్తోంది.

'ఈ పడ్డ బాధలు చాలేయి కాదు కాబోలు! నేను కాపురానికి వచ్చేక ఆయన జ్వరున చీది ఎరగరు ఇదేం ఖర్మమో - పిల్లకి కాస్త తగ్గేయనుకునేసరికి ఆయనకి పట్టుకుంది.'

నా చిన్నబుర్రకి ఒక ఆలోచన మెరుపులా తోచింది. పెరట్లోకి అక్కయ్యని పిలిచాను.

'నే చెప్పినట్టు చేశావంటే చిన్నకబురు చెబుతాను.'

'ఏమిటదీ?' అక్కయ్య ఆశ్చర్యంగా చూసింది.

'నిన్నరాత్రి నువ్వు బావసంగతి అంతా చెప్పిన దగ్గిర్నుంచీ నాకు అతనిమీద చెప్పలేనంత కోపంగా ఉంది - నీ పిల్లలు తన పిల్లలు మాత్రం కారా యేం? అంత చాకిరి నువ్వే చేసుకుని ఎందుకు బాధపడాలీ? నేను పెద్దవాణ్ణైతే బావకంటే పొడుగూ వెడల్పు ఉంటే తెలిసేది మజా'

అక్కయ్య అభిమానంగా నా తల నిమిరింది.

'అయితే యిప్పుడేమంటావురా?' అంది అదోలా నవ్వి.

'అవును. ఎవరిదాకా వచ్చేదాకా వాళ్లకి తెలీదు. ఇవాళ బావకి జ్వరం రావడం మంచికే వచ్చింది. ఒక్కడ్నే బాధపడనీ - నువ్వు పిల్చినా వెళ్ళకు...మందుయివ్వడం, దగ్గిర కూర్చుని విసరడం - యిలాంటివి చెయ్యకు...'

అక్కయ్య మాటాడలేదు. ఆలోచిస్తూ కూర్చుంది.

'ఏం నామాట వింటావా? ఇవాళ ఒక్కరోజూను. లేకపోతే నాకేం? నీ ఖర్మం'

'అలాగే లేరా.. ఇవేం జబ్బులో, ఎలా వచ్చిన జ్వరం అలా తగ్గిపోతే బాగుణ్ణు'

'ఏం మించిపోయింది లేదులే - కాస్త తగల్నీ' అన్నాను నేను కోపంగా...

'తాయారూ, తాయారూ...' మా బావ కేక వినిపించింది మా అక్కయ్య వెళ్ళబోయింది. నేను అడ్డుకున్నాను

'ఇన్ని చెబితే యిదా నువ్వు చేసేపనీ? పిల్లలు జబ్బులతో అలా గిలగిలలాడుతూంటే బావ బ్రతిమాలినా పలికేవాడా? నువ్వెందుకు వెళ్ళాలీ?'

అక్కయ్యను బలవంతంగా అడ్డేసి నేను బావదగ్గిర కెళ్లేను.

'ఎందుకు బావా, అక్కయ్య అన్నం వారుస్తోంది.. ఎందుకూ?'

'పనుంది - యిలా పిలు'

'ఏమిటా పనీ? నాతో చెప్పు చేస్తాను'

'ముందు దాన్ని పిలవోయ్'

'ఇప్పుడది రావడానికి కుదరదు. ఇంతకీ ఏపనికైనా హమేషా సిద్ధంగా వీధిలో యిద్దరు బంట్రోతులున్నారు. ఇంకా ఏదైనా కావలిస్తే సుబ్బమ్మఉంది. వాళ్ళచేత చేయించుకోవచ్చు..'

తిరిగి జవాబుకేనా చూడకుండా నేను యింట్లోకి వచ్చేశాను అక్కయ్య వెళ్లకుండా ముక్కాలిపీట వేసుకుని వంటింటికి గొళ్లెం పెట్టేను. దీనితో బావ నిద్ర మత్తు వదలాలి!

* * *

ఇదేమిటమ్మా యీ అక్కయ్య? జబ్బులతో పోరాడలేక, యింకో మనిషి లేక—కూడా బావ వుండీ ఏమీ చెయ్యక నానా అవస్థా పడ్డానని రాత్రి కంటనీరు పెట్టుకుని చెప్పిందీ ... ఇప్పుడు - తనమటుకు తనకే తెలిసొస్తుంది, ఆగవే అంటే పట్టుకోడమే కష్టమైపోతోందీ!

ఎలా అయితేనేం - నానా అవస్థాపడి అక్కయ్యను అంతవరకూ బావదగ్గిర కెళ్ళకుండా కాపాడేను డాక్టరు రావడం, మందిచ్చి వెళ్లడం...యివన్నీ కనుక్కోడానికి అక్కయ్య కెంత సిగ్గులేకపోయిందో! సుబ్బమ్మద్వారా అన్నీ తెలుసుకుంటూనే ఉందిట ఎంత యిది లేదో!

అక్కయ్యా నేనూ పక్క పక్కని, మంచాలు వేసుకు పడుకున్నాం. నేను పడుకోబోతూ అక్కయ్యకి మళ్ళీ వార్నింగు యిచ్చాను.

'ఒసే అక్కయ్యా, చూడు...నువ్వు పదిహేనేసి రోజులు ఏ సాయమూ లేకుండా అనుభవించావు. కనీసం ఈఒక్క రోజేనా బావని అనుభవించనీ ..ఈ ఒక్క రాత్రే గడవనీ రేపు చూద్దాం ఇదుగో మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను కదిలావంటే సరస్వతోడూ...' బావకి పట్టినస్థితి తలుచుకుని సరదా పడుతూ ఎప్పుడు పడుకున్నానో నాకే తెలీదు. ఓ రాత్రివేళ లేచి చూసేసరికి అక్కయ్య పక్కమీద లేదు! గబగబా బావ గదిలోకి వెళ్లేను. కిటికీలోంచి చూశాను. "బావకి కాళ్లు పడుతోంది. దీన్ని చావగొట్టినా పాపంఉందీ? పైగా అంటోంది ఎంత సిగ్గులేదో!

'అబ్బ - వళ్లెంత కాలిపోతోందో ... ఓసారి డాక్టర్ని మళ్ళీ పిలుస్తే?'

'వాడికేం తెలుసు కుర్రనాగమ్మ! చిన్నబుచ్చుకుంటాడని మీ దగ్గిరికి రాలేదు. ఎంత బాధపడ్డారో! వన్నెం చేస్తే పాపముందీ?'

'బత్తాయి రసం యియ్యనా... ఇలా తిరగండి ఆ కనుబొమలు పడతాను.'

* * *

నాకు ఒళ్లు మండిపోయి ఆ మర్నాడే యింటికొచ్చేశాను. అక్కయ్య బావను గురించి అన్నదీ, నేను చేసిందీ...అన్నీ పూర్తిగా అమ్మకి చెప్పి అడిగేను

'అమ్మా...అక్కయ్య యిలా ఎందుకు చేసిందే?'

అమ్మ జవాబు చెప్పలేదు నవ్వింది. నాకర్థం కాలేదు ఎందుకు నవ్విందో? ★

సకల దంత వ్యాధులకు
కోతిమార్కు
నల్ల పండ్లపొడి

ప్రతిచోట దొరకును.
నోగి అండ్ కో
37 చైనాబజార్ రోడ్, మద్రాసు-1
బెజవాడ స్టాకిస్టులు. ట్రేడ్ ప్రమోటింగు కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 50 గాంధీనగరం.